ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 98 | బుధవారం 9-04-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..

### యూనివర్సిటీల్లో 1061
### అసిస్టెంట్ ప్రొఫెసర్
# పోస్టుల భర్తీ..
## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్,ఏప్రిల్8:** తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ పునర్నిర్మాణం వైపు ప్రజా ప్రభుత్వం బలమైన అడుగులు వేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా ట్విట్టర్ వేదికగా ఒక ముఖ్యమైన ప్రకటన చేశారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 1061 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి మార్గదర్శకాలు విడుదల చేసినట్టు తెలిపారు. ఈ పక్రియను 15 సంవత్సరాల పాటు– నిర్వహించకపోవడం నిజంగా షాకింగ్ అని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ పాలనలో విద్య రంగం పట్ల చూపిన నిర్లక్ష్యం పేద బిడ్డల భవిష్యత్‌ను దెబ్బతీసిందని సీఎం విమర్శించారు. ఇది క్షమించలేని నేరమని ఆయన పేర్కొన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించడంలో గత ప్రభుత్వం విఫలమైన తీరు రాష్ట్రం అభివృద్ధికి అడ్డు పడిందని చెప్పారు. ఈ మేరకు జరిగిన పొరపాట్లను గుర్తిస్తూ, సరిచేస్తూ ప్రజా ప్రభుత్వం రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. ముఖ్యంగా విద్యా వ్యవస్థలో గల ఖాళీలను నింపుతూ, నాణ్యతగల బోధనకు అవసరమైన మానవ వనరులను సమకూర్చే దిశగా ఈ చర్యలు ఎంతో కీలకమని వ్యాఖ్యానించారు. ఈ పోస్టుల భర్తీతో రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలకు కొత్త ఊపిరి లభించనుంది. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం అందించేందుకు ఇది కీలక దశగా మారనుంది. ముఖ్యంగా పేద కుటుంబాల నుండి వచ్చిన విద్యార్థులకు ఇది ఒక రకం న్యాయం కూడా. విద్యారంగాన్ని బలోపేతం చేయడమే రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి మించిన దారి అంటూ, ముఖ్యమంత్రి పేర్కొంటూ ఈ పక్రియను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

### పటేల్ సిద్ధాంతానికి..ఆర్ఎస్ఎస్
# భావజాలం వ్యతిరేకం


**జాతీయ నేతలపై బిజెపి, ఆర్ఎస్ఎస్‌ల కుట్రలు**
**మతపరమైన విభజనతో సమస్యలు పక్కదారి**
**పటేల్, నెహ్రూ సాన్నిహిత్యం గురించి వారికేం తెలుసు**
**కాంగ్రెస్ కార్యవర్గ భేటీలో ఖర్గే అధ్యక్షోపన్యాసం**



**అహ్మదాబాద్,ఏప్రిల్8:** సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ సిద్ధాంతం ఆర్ఎస్ఎస్ భావజాలానికి భిన్నమైనదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పష్టం చేశారు. స్వాతంత్యోద్యమంలో 'ఏమాత్రం పాత్ర లేని' సంస్థ పటేల్ వారసత్వం గురించి చెప్పుకోవడం హాస్యాస్పదం అని ఖర్గే అన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ జాతీయ హీరోలకు వ్యతిరేకంగా 'పక్కా కుట్ర' సాగించాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మంగళవారం ఆరోపించారు. అహ్మదాబాద్‌లోని సర్దార్ పటేల్ మెమోరియల్‌లో విస్తృత కాంగ్రెస్ కార్యవర్గం (సిడబ్లుసి) సమావేశంలో ఖర్గే ప్రారంభోపన్యాసం చేస్తూ, ఇప్పుడు మతపరమైన విభజనకు పాల్పడడం ద్వారా దేశంలోని మౌలిక సమస్యల నుంచి దృష్టి మళ్లిస్తున్నారని ఆరోపించారు. నెహ్రూ– పటేల్ మధ్య నిత్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగేవి. అన్ని విషయాలపై నెహ్రూ ఆయన సలహాలు తీసుకునే వారు. పటేల్ అంటే ఆయనకు అమితమైన గౌరవం. ఏదైనా సలహా తీసుకోవాల్సి వస్తే స్వయంగా నెహ్రూనే పటేల్ ఇంటికి వెళ్లేవారు. పటేల్ సౌలభ్యం దృష్టి ఉంచుకుని సీడబ్ల్యూసీ సమావేశాలు ఆయన ఇంట్లోనే నిర్వహించేవారు. అలాంటి గొప్ప నాయకులపై భాజపా– ఆర్ఎస్ఎస్ కలిసి కుట్ర చేస్తున్నాయని ఖర్గే ఆరోపించారు. మరొక వైపు స్వల్ప జనాధిపత్యం దేశ వనరులను గుప్పిటలోకి తీసుకోవడం ద్వారా ప్రభుత్వాన్ని నియంత్రించే పథంలో సాగుతోందని ఆయన పేర్కొన్నారు. సర్దార్ పటేల్‌ను ఖర్గే ఉటంకిస్తూ, సంస్థాగత బలం ప్రధానమైనదేనని, సంస్థ లేకుండా కేవలం సంఖ్యాబలం అర్థరహితం అని అన్నారు. గత అనేక సంవత్సరాలుగా జాతీయ హీరోలు పలువురి విషయమై పక్కా కుట్ర సాగిస్తున్నారని ఆయన ఆరోపించారు. 'గడచిన 140 సంవత్సరాలుగా దేశానికి సేవ చేసిన, దేశం కోసం పోరాడిన మహోన్నత చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఒక వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. తమ విజయాలుగా చూపేందుకు ఏమీ లేనివారే ఈ పని చేస్తున్నారని ఖర్గే విమర్శించారు. బిజెపి, ఆర్ఎస్ఎస్‌పై ఖర్గే విరుచుకుపడుతూ, స్వాతంత్యోద్యమంలో తమ కృషిగా చూసేందుకు వారికి ఏమీ లేదని ఆయన అన్నారు. సర్దార్ పటేల్, పండిత్ నెహ్రూ మధ్య సంబంధాన్ని ఆ దిగ్గజాలకు ఒకరంటే ఒకరికి పడదనేలా చూపేందుకు అవి కుట్ర పన్నాయి. వారు ఒక నాణానికి రెండు వైపుల వారనేది వాస్తవం. వారి మధ్య సుహృద్భావపూర్వక సంబంధాలు ఉన్నాయనేందుకు దాఖలాలుగా అనేక ఘటనలు, పత్రాలు ఉన్నాయని ఖర్గే స్పష్టం చేశారు. 'వారిద్దరి మధ్య దాదాపు రోజూ ఉత్తరప్రత్యుత్తరాలు సాగుతుండేవి. నెహ్రూజీ అన్ని విషయాలపై ఆయన సలహా తీసుకుంటుండేవారు. పటేల్ సాహెబ్ అంటే నెహ్రూజీకి అపార గౌరవం ఉంది. బాబా సాహెబ్ అంబేద్కర్‌ను రాజ్యాంగ సభ సభ్యునిగా చేయడంలో మహాత్మా గాంధీ, సర్దార్ పటేల్ ముఖ్య పాత్ర పోషించారని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మద్దతు లేకపోతే రాజ్యాంగం రచన జరిగి ఉండేదే కాదని 1949 నవంబర్ 25న రాజ్యాంగ సభలో తన చివరి ప్రసంగంలో అంబేద్కర్ స్వయంగా చెప్పారని ఖర్గే గుర్తు చేశారు.

### దిల్‌సుఖ్‌నగర్ పేలుళ్ల కేసు
# దోషులకు ఉరి

**ప్రజాస్వామ్యంలో హింస, ఉగ్రవాదానికి చోటు లేదు**
**హైకోర్టు తీర్పును స్వాగతించిన కిషన్ రెడ్డి**



**హైదరాబాద్,ఏప్రిల్8:** మారణహోమాన్ని సృష్టించిన దోషులకు ఉరే సరైన శిక్ష అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. దిల్‌సుఖ్ నగర్ జంట బాంబు పేలుళ్ల ఘటనపై హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని అన్నారు. ఈ ఘటనపై తెలంగాణ హైకోర్టు తీర్పుపై స్పందించిన కిషన్ రెడ్డి.. ప్రజాస్వామ్యంలో హింస, ఉగ్రవాదానికి చోటు లేదని చెప్పారు. 12 ఏళ్లుగా ఈ ఘటన ఓ పీడకలలా వెంటాడుతోందని, ఈ తీర్పుతో బాధిత కుటుంబాలకు సరైన న్యాయం జరిగిందని భావిస్తున్నానని తెలియజేశారు. బాధిత కుటుంబాలకు మేము అండగా ఉంటామని కిషన్ రెడ్డి మాట ఇచ్చారు. దిల్‌సుఖ్‌నగర్ జంట బాంబు పేలుళ్ల ఘటనపై తెలంగాణ హైకోర్టు తీర్పుపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. దిల్‌సుఖ్‌నగర్ జంట బాంబు పేలుళ్ల ఘటనపై తెలంగాణ హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని అన్నారు. మారణహోమాన్ని సృష్టించిన ఉగ్రవాదులకు ఉరే సరైన శిక్ష అని తెలంగాణ అత్యున్నత న్యాయస్థానం పేర్కొనడం ప్రజాస్వామ్యంలో హింస, ఉగ్రవాదానికి చోటు లేదని మరోసారి స్పష్టమైందని చెప్పారు. 12 ఏళ్లుగా ఓ పీడకలలా వెంటాడుతున్న బాధితుల కుటుంబాలకు సరైన న్యాయం జరిగిందని భావిస్తున్నామని తెలిపారు. బాధిత కుటుంబాలకు తాము అండగా ఉంటామని కిషన్ రెడ్డి మాటిచ్చారు. ఎన్ఐఏ కోర్టు విధించిన ఉరిశిక్షను హైకోర్టు సమర్థించడం పట్ల బీజేపీ పార్టీ పక్షాన హర్షం వ్యక్తం చేస్తున్నాని కిషన్ రెడ్డి అన్నారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించేందుకు జీరో టోలెరెన్స్ విధానంతో మోదీ ప్రభుత్వం పనిచేస్తోందని ఉద్ఘాటించారు. గత 11 ఏళ్ల బీజేపీ పాలనలో ఇలాంటి ఘటనలకు తావు లేదని తేల్చిచెప్పారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇచ్చిందని గుర్తుచేశారు. ఉగ్రవాదాన్ని సంపూర్ణంగా నిర్మూలించే దిశగా మోదీ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని అన్నారు. ప్రజాస్వామ్యంలో బుజ్జగింపు రాజకీయాలు ఏ మాత్రం ప్రోత్సహించ కూడదని.. ఈ విషయాన్ని అన్ని రాజకీయపార్టీలు గుర్తుంచుకోవాలని సూచించారు.

# దేశంలో ఎస్సీ,ఎస్టీ,బిసిల పట్ల వివక్ష

**- బిసిలకు జరుగుతున్న అన్యాయంపైనే నా గళం - పూలే విగ్రహ ఏర్పాటులై 11లోగా ప్రకటన చేయాలి**
**- ఇందిరాపార్క్ వద్ద ధర్నాలో ఎమ్మెల్సీ కవిత డిమాండ్**



**హైదరాబాద్,ఏప్రిల్8:** దేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీల పట్ల జరుగుతున్న వివక్షను అడ్డుకోవాల్సి ఉందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. బీసీల హక్కుల కోసం ఇందిరాపార్క్ వద్ద చేపట్టిన దీక్షలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఇది ప్రజాస్వామ్య దేశమా.. అనే ప్రశ్నలను ఆమె సంధించారు. శ్రీరామనవమి సందర్భంగా రాజస్థాన్ లో కాంగ్రెస్ ఎమ్మెల్యే టికారాం జుల్లి రామాలయాన్ని దర్శించుకెళ్తే, ఆలయం మైలపడిందని అభిప్రాయపడుతూ సంప్రోక్షణ చేపట్టిన దళిత వ్యతిరేక వర్గాల చర్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దౌర్భాగ్యమైన ఘటనలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో జరుగుతున్నాయంటే, ప్రజాస్వామ్యం, సమానత్వం, సోదరభావం అన్నది కేవలం మాటలకే పరిమితమవుతోందని ఆమె వ్యాఖ్యానించారు. అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవానికి దేశపు గౌరవనీయ రాష్ట్రపతిని ఆహ్వానించకపోవడాన్ని ఆమె తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రపతి గిరిజన మహిళ అయితే ఏమి? ఆమెను ఆహ్వానించకపోవడం బీజేపీ ప్రభుత్వం ఎస్టీ సామాజిక వర్గం పట్ల తీసుకున్న దారుణ వైఖరని పేర్కొన్నారు. బీసీలకు కూడా ఈ దేశంలో ఇప్పటికీ అనేక అవమానాలు జరుగుతున్నాయని ఆమె అన్నారు. ధర్నాలు ఎందుకు చేస్తున్నాం? అని కొంతమంది అడుగుతున్నారని, బీసీ సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పట్ల నా ఆవేశం, ఆవేదన ఇవి. రాజకీయ అవసరం కాదు, ఇది హక్కుల పోరాటం అని స్పష్టం చేశారు. ఈబ్ల్యూఎస్ అమలుతో 50శాతం రిజర్వేషన్ పరిమితిని ఎత్తేసిన నేపథ్యంలో, కోర్టులు రిజర్వేషన్‌ను అడ్డుకునే అవకాశమే లేదని ఆమె అభిప్రాయపడ్డారు. బీసీలకు అర్హతకు తగ్గ రిజర్వేషన్లు ఇవ్వాలంటే ఇది సరైన సమయమని పేర్కొన్నారు. అసెంబ్లీ ఆవరనలో పూలే విగ్రహం పెట్టాలని తాము కోరుతున్నామని, ఇందుకోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నామని అన్నారు. ఏఐ అంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కాదని, అనుముల ఇంటెలిజెన్స్ అని, ఇది రాష్ట్రానికి ప్రమాదమని కల్వకుంట్ల కవిత అన్నారు. అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహం ఏర్పాటుకై కవిత మంగళవారం ఇందిరాపార్క్ వద్ద నిరాహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వాస్తవానికి అనుముల ఇంటెలిజెన్స్‌తోనే రాష్ట్రానికి ప్రమాదమని వ్యాఖ్యానించారు. ఇది రాష్ట్రంలో విధ్వంసం సృష్టిస్తోందని కవిత అన్నారు. ఇది పక్కకు జరిగితే తప్ప రాష్ట్రం బాగుపడే పరిస్థితి కనిపించడం లేదని చెప్పారు. ప్రజలను మోసం చేయడమే అనుముల పని అని విమర్శించారు. అనుముల ఇంటెలిజెన్స్‌ను వాడి కులగణనను తప్పదోవ పట్టించారని, బీసీకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. సర్వే వివరాలను అసెంబ్లీలో పెట్టకుండా అధ్యయనం చేసిన తర్వాత రిజర్వేషన్ ఇస్తారట అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో సమగ్ర కుటుంబ సర్వే వివరాలను వెబ్‌సైట్‌లో పెట్టామని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆ ధైర్యం ఎందుకు లేదని కవిత ప్రశ్నించారు. 2011లో యూపీఏ హయాంలో దేశంలో కులగణన చేసినా ఇప్పటికీ ఆ వివరాలు వెల్లడించలేదని అన్నారు. ఆ వివరాలను వెల్లడించేలా కేంద్రంపై ఒత్తిడి చేయాలని, అందుకు తాము కూడా కలిసి వస్తామని చెప్పారు. అదేవిధంగా కాంగ్రెస్ నేతలలాగా తాము ఢిల్లీలో దొంగ దీక్షలు చేయబోమని, అవసరమైతే ఢిల్లీకి వెళ్లి నిరవధికంగా దీక్షకు కూర్చుంటామని అన్నారు. చట్టసభలు బిల్లులను ఆమోదించి నాలుగు వారాలైందని, ప్రస్తుతం ఆ బిల్లుల స్థితి ఏమిటో ప్రభుత్వం చెప్పాలని కవిత డిమాండ్ చేశారు. ఆ బిల్లులు గవర్నర్ వద్దనే పెండింగ్‌లో ఉన్నాయా.. లేదంటే రాష్ట్రపతికి పంపించారా..? అని నిలదీశారు. బిల్లుల ఆమోదం తర్వాత అన్ని పార్టీలను ప్రధాని వద్దకు తీసుకెళ్తామని సీఎం అన్నారని, కానీ ఇప్పటివరకు అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లలేదని అరోపించారు. బీజేపీతో రేవంత్‌రెడ్డికి లాలూచీ ఉన్నదని, బీజేపీని కాపాడటం కోసమే కాంగ్రెస్ పార్టీ ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లడం లేదని ఆరోపణలు చేశారు.అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లడానికి బదులు కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో తుఫేల్ ధర్నా చేశారని, ఆ ధర్నాకు రాహుల్ గాంధీ వస్తారని ఊదరగొట్టారని, కానీ చివరికి ఆయన రాలేదని కవిత చెప్పారు. ఢిల్లీలో కూడా ముఖ్యమంత్రి తెలుగులో మాట్లాడారని, ఢిల్లీ పెద్దలపై ఒత్తిడి తేవాలంటే వాళ్లకు అర్థమయ్యే భాషలో చెప్పాలని అన్నారు. రేవంత్ సర్కారుకు చిత్తశద్ధి ఉంటే కులగణన నివేదికను అసెంబ్లీలో పెట్టాలని,ఏప్రిల్ 11లోగా పూలే విగ్రహం ఏర్పాటు–పై ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

### రేవంత్ రెడ్డిని కాపాడుతుందే
# బీజేపీ నాయకత్వం

**బీజేపీ, కాంగ్రెస్ ఉమ్మడి సిఎం రేవంత్‌రెడ్డి**
**రక్షణ కవచంగా నిలిచిన బండి సంజయ్**
**మీడియాతో కెటిఆర్**

**హైదరాబాద్,ఏప్రిల్8:** సీఎం రేవంత్ రెడ్డిని కాపాడుతుందే బీజేపీ నాయకత్వమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కెటి రామారావు ఆరోపించారు. దేశంలో అత్యంత పవర్ ఫుల్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని తెలిపారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం కేటీఆర్ మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా ..బీజేపీ, కాంగ్రెస్ ఉమ్మడిగా బలపర్చిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని చెప్పారు.రేవంతర్ రెడ్డికి బండి సంజయ్ రక్షణ కవచమని కేటీఆర్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అనుకుంటే హెచ్‌సీయూ భూముల అమ్మకం ఆపలేదా అని నిలదీశారు.రాజకీయ బాంబులు పేలకపోవటంతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సైలెంట్ అయ్యారని విమర్శించారు. అమృత్ టెండర్లలో అవినీతి జరిగిందని బీజేఎల్పీ లీడర్ మహేశ్వరరెడ్డి కూడా అన్నారని కేటీఆర్ గుర్తుచేశారు. రేవంత్, రాహుల్ (ఆర్ఆర్) టాక్స్ అని స్వయంగా ప్రధాని మోదీ అన్నారని... కానీ యాక్షన్ ఎందుకు తీసుకోలేదని కేటీఆర్ ప్రశ్నించారు. బీజేపీ కోసం తామెందుకు.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉంటామని అన్నారు. హైదరాబాద్ పరిధిలో పోటీకి తమకు సరిపడా నంబర్ లేదని చెప్పారు. ఎన్నికల్లో పోటీపై తమ విధానం తమకు ఉంటుందని అన్నారు. ఎల్పీజీ ధర పెంచి కేంద్ర ప్రభుత్వం ప్రజల నడ్డి విరుస్తోందని విమర్శించారు. హెచ్‌సీయూ భూముల విషయంలో కేంద్రమంత్రి బండి సంజయ్‌కు అంత ఉలికిపాటు ఎందుకని కేటీఆర్ ప్రశ్నించారు. జాతీయ పార్టీలను నమ్ముకుంటే తెలంగాణ మునిగినట్లేనని విమర్శించారు. వరంగల్ సభ ద్వారా ఇదే సందేశాన్ని కేసీఆర్ ప్రజలకు ఇవ్వబోతున్నారని తెలిపారు. హాస్టల్స్, గురుకులాల్లో సన్న బియ్యం ప్రవేశపెట్టిందే కేసీఆర్ అని చెప్పారు. సన్న బియ్యం కాన్సెప్ట్ కొత్తదేమీ కాదని అన్నారు. లోకల్ బాడీ ఎన్నికలు పెడితే.. కాంగ్రెస్‌కు ఉన్న ఆదరణ ఏంటో తెలుస్తుందని కేటీఆర్ తెలిపారు. నీటి కేటాయింపుల విషయంలో ఏపీ తరుపున వాదనలు వినిపించిన ఆదిత్యనాథ్ దాస్‌ను తెలంగాణ అడ్వైజర్‌గా నియమించడం ఏంటని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. చంద్రబాబు చెప్పినందున.. ఆదిత్యానాథ్ దాస్‌ను పెట్టుకున్నారేమోనని విమర్శించారు. తెలంగాణకు వ్యతిరేకంగా కొట్లాడిన వ్యక్తిని రాష్ట్ర ప్రభుత్వం నియమించటం ఏంటని కేటీఆర్ నిలదీశారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న నీటి సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శలు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గోదావరి, కృష్ణా జలాల్లో విచ్చలవిడిగా జలదోపిడికి పాల్పడ్డారని ఆరోపించారు. కాంగ్రెస్‌కు కేసీఆర్‌పై ఉన్న ద్వేషంతో రైతులను ఎండ గడుతున్నారని ధ్వజమెత్తారు. మేడిగడ్డ ఎప్పుడు కొట్టుకుపోతుందా అని.. కాంగ్రెస్ గుంట నక్కలా ఎదురుచూస్తోందని కేటీఆర్ విమర్శించారు.

# అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతా గాని ప్రభుత్వం ఆదుకోవాలి

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అఖిలభారత ఐక్య రైతు సంఘం డిమాండ్



**తొలిసమయం, ఇల్లందు. ఏప్రిల్ 08**
సోమవారం రాత్రి అకాల వర్షం మూలాన ఇల్లందు మండలంలో మర్రిగూడెం. పోలవరం .కొమరారం. పోచారం బోయ తండా .మాణిక్యారం ముత్తారం కట్ట .మసివాగు. మరియు ఇతర ప్రాంతాలలో అకాల వర్షం పెనుగాలులతో వరి మొక్కజొన్న పంటలు నేలమట్టమయ్యాయి. ఆరుగాలం కష్టపడి కంటికి రెప్పలా కాపాడుకొని నోటి కందిన ముద్ద నేలమట్టం కావడంతో ఇల్లందు మండల పరిధిలో గల రైతులు బోరున విలపిస్తున్నారు అకాల వర్షంతో నష్టపోయిన పంటలను సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా )అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో నష్టపోయిన పంట చేయలనులను సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా)రాష్ట్ర నాయకులు .నాయని రాజు. అఖిలభారత ఐక్య రైతు సంఘం(%ూ×ఖఖూ%) డివిజన్ కార్యదర్శి. లిశ్రీ రామ్ కోటయ్య. అఖిలభారత ఐక్య రైతు సంఘం (%ూ×ఖఖూ%)మండల కార్యదర్శి .జూకంటి గాంధీ .సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కొమరారం ప్రాంతీయ కమిటీ కార్యదర్శి బుర్ర రాఘవులు మాట్లాడుతూ ఈ అకాల వర్షంతో నష్టపోయిన అన్ని రకాల పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని కలం మీద తడిసిన గింజలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని మరియు మొక్కజొన్న పంట ఎకరాకు 25 వేల రూపాయలు వరి పంటకు ఎకరాకు 35 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించి అకాల వర్షంతో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు అకాల వర్షంతో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోకపోతే ప్రజా ఉద్యమాన్ని ఉద్రిక్తం చేస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మండల నాయకులు. అజ్మీర బిచ్చ. వాంకుడోత్ శంకర్. కోరం ముత్తక్క. ఇస్లావత్ కోటేష్. బుర్ర లక్ష్మయ్య. ప్రగతిశీల యువజన సంఘం(PYL)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ దేవా. ప్రాంతీయ కమిటీ నాయకులు కుంజసమ్మన్న .భూక్య పాషా తనకం సత్యం. కాంపాటి యలంధర్ . కాంపాటి జగ్గులు . అజ్మీర ఈరు .ధరావత్ పాప .కుంజ కృష్ణ. ధరావత్ హరిలాల్, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో సమస్యల అధ్యయన యాత్ర

## సమస్యలపై ఇంటింటి సర్వే : సిపిఎం



**తొలిసమయం, ఇల్లందు ఏప్రిల్,08 :**
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలు ఏ మేరకు చేరుతున్నాయో అధ్యయనం చేస్తూ స్థానికంగా రాజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుకుంటూ సిపిఎం ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో సుభాష్ నగర్ గ్రామపంచాయతీ బుడిగ జంగాల కాలనీ లో ఇంటింటి సర్వే కార్యక్రమన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం ఇల్లందు మండల కార్యదర్శి వర్గ సభ్యులు తాళ్లూరి కృష్ణ మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అనేక వాగ్దానాలు చేసి ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నార గడిచిందని ప్రజలకు ఇచ్చిన హామీలు అమలులో మాత్రం చిత్తశుద్ధి లోపించిందని అన్నారు. గ్రామపంచాయతిలో ఎన్నికలు జరగక పోవడం వలన స్పెషల్ అధికారుల పాలనలో ఎక్కడి సమస్యలు అక్కడే స్థానికంగా తిష్ట వేసుకొని కూర్చున్నాయని అన్నారు. ఆరు గ్యారంటీ లో ఇందిరమ్మ ఇళ్ళు అర్హులకు రాకుండా పోయాయాని,కొత్తగా రేషన్ కార్డులు ఇచ్చిన దాకలాలు లేవని అన్నారు. ఆరు గ్యారంటీలో ఒక ఉచిత బస్సు తప్ప మిగతావాన్ని పూర్తి స్థాయి లో అమలులో లేవని అన్నారు. ఈ ఇంటింటి సర్వే లో వచ్చిన సమస్యలపై భవిష్యత్తులో ప్రజా సమీకరణ తో ఆందోళలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల కార్యదర్శి వర్గ సభ్యులు మన్నెం మోహన్ రావు,సిపిఎం శాఖ కార్యదర్శి మాదారపు వెంకటేశ్వర్లు, నాయకులు వజ్జ సురేష్, సుబ్బారావు, శ్రీశైలం, రమేష్, కళ్యాణ్, గోపి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగ పరిరక్షణకై

# కాంగ్రెస్ పార్టీ ఎంతకైనా తెగిస్తుంది : ఎమ్మెల్యే నాయిని

### గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ మోడీ మార్క్ పాలనా సాగిస్తోంది నాయిని




**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 8**
రాజ్యంగ పరిరక్షణ లో భాగంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశంతో మరియు అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించు కోవాలంటూ హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు %ఉ% వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రోజున వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 7, 9 %ఉ% 10 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో రాగన్నదర్వాజ నుండి రాజ్యాంగ పరిరక్షణ యాత్ర నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ వారసత్వం మరియు విలువలను కాపాడటానికి మరియు దేశవ్యాప్తంగా గ్రామాలు మరియు పట్టణాలను ఐక్యత మరియు సామాజిక న్యాయం సందేశంతో అనుసంధానించడానికి ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నామని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ ను అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానపర్చింది బిజెపి పార్టీ ప్రపంచం మొత్తం ఆదర్శంగా భావించే మహాత్మా గాంధీని ఆయన సొంత దేశ పాలక పార్టీ నెమ్మదిగా తొలగిస్తోంది. అందుకే కాంగ్రెస్ ముందుకు సాగి బాబాసాహెబ్ అంబేద్కర్ మరియు మహాత్మా గాంధీ వారసత్వాన్ని కాపాడుతోంది" అని ఆయన అన్నారు. దేశ ప్రజలకు సమాన హక్కులు, సమన్యాయం కల్పిస్తూ రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను ప్రజాస్వామ్య స్ఫూర్తిని బిజెపి పాలకులు కాలరాస్తున్నారు. దేశంలో ఇటీవల పరిణామాలు సమాజంలో అశాంతిని నెల కోల్పుతూ విభేదాలు సృష్టిస్తూ రాజకీయ మనుగడ కోసం మత విద్వేషాలను రెచ్చ గొడుతు మరియు రాజ్యాంగం లౌకికవాదం పై బిజెపి దాడి చేస్తోంది. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్య%శీ%గాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా అందరికీ సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారి ఆలోచనలను కాపాడుకుంటూ జై బాపు,జై భీమ్, జై సంవిదాన్ నినాదంతో ఉద్యమిద్దామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, వేముల శ్రీనివాస్. చీకటి శారద ఆనంద్, నెక్కొండ కల్పన కిషన్, మాజీ కార్పొరేటర్లు నసీం జాహాన్, నాగరాజు, పులి రాజు, అలువల కార్తీక్, బంక సంపత్ యాదవ్, అంబేద్కర్ రాజు, మహమ్మద్ జాఫర్, ఎస్. కుమార్ యాదవ్, సైండ్ల శ్రీకాంత్, మహమ్మద్ నసీర్, హరిసింగ్, బొమ్మతి విక్రం, గుంటి స్వప్న, డి. ప్రణయ్ దీప్, నాగ సోమేశ్వర్, మహమ్మద్ ఖుర్షీద్ , మహమ్మద్ యాకుబ్, బి. రామకృష్ణ, వినయ్, మాడిశెట్టి సతీష్, మంద రాకేశ్, పల్లం రమేష్ , రావుల మధు, ఎల్లయ్య, జావీద్, ఆజాద్ సింగ్, అయేషా నస్రీన్, తదితరులు పాల్గొన్నారు.

# దంతాలపల్లి మండలంలో ఎమ్మెల్యే పర్యటన

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్



**తొలి సమయం దంతాలపల్లి ఏప్రిల్ 8**
దంతాలపల్లి మండలంలో రేపు ఏప్రిల్ 9న డోర్నకల్ శాసనసభ్యుడు రామచంద్రనాయక్ మండలంలో పర్యటించడం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్ తెలిపాడు. పర్యటన వివరాలు
1. మధ్యాహ్నం 1:00 గంటలకు బీరిశెట్టి గూడెం లోని పంతులు తండాలో నూతన రోడ్డుకు శిలాఫలకం శంకుస్థాపన
2. మధ్యాహ్నం 1:30 దంతాలపల్లి లోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో కళ్యాణ లక్ష్మి...షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ డాక్రా గ్రూపులకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరుగుతుంది
3. మధ్యాహ్నం 2:30 తూర్పు తండాలో ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం
4. మధ్యాహ్నం 3:00గంటలకు రామవరం గ్రామంలో డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు మరియు గ్రామ పంచాయతీ బిల్డింగుకు శిలాఫలకం శంకుస్థాపన చేస్తారు
5. సాయంత్రం 4:00గంటలకు పెద్దముప్పారం గ్రామంలో నూతన రోడ్డు శిలాఫలకం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు
6.సాయంత్రం 5:00 గంటలకు దొనకొండా గ్రామంలో గ్రామపంచాయతీ బిల్డింగ్ కు శిలాఫలకం శంకుస్థాపన చేస్తారు కావున కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు %దీూ% లు కార్యకర్తలు అందరూ ?ఈ కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయగలరనీ తెలిపాడు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్



**తొలి సమయం దంతాలపల్లి ఏప్రిల్ 8**
దంతాలపల్లి మండలం గున్నెపల్లి గ్రామంలో డోర్నకల్ శాసనసభ్యుడు డాక్టర్ రామచంద్రనాయక్ సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్ అందజేశాడు. కోడిమల నాగయ్య S/O వీరయ్య =22500 ఉప్పల వెంకటేశ్వర్లు S/O బిక్షపతి=50.000 రూపాయల చెక్కును భట్టు నాయక్ అందజేశాడు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ సంపెట రాము. జిల్లా నాయకులు. లింగారెడ్డి. రాంరెడ్డి. కొమ్మినేని సతీష్.కొమ్మినేని రవీందర్.పొన్నెటీ బాలాజీ. జిల్లా యూత్ కార్యదర్శి సురేష్. నియోజకవర్గ ఉపాధ్యక్షులు హరికృష్ణ.మండల యూత్ అధ్యక్షులు సంపెట సురేష్ గౌడ్.మండల నాయకులు.తండా రాములు. నవీన్ రెడ్డి. మాజీ ఎంపీటీసీ మధుకర్ రెడ్డి. దుండీ వెంకటేశ్వర్లు. గ్రామ పార్టీల అధ్యక్షులు. మహేందర్ రెడ్డి.ఆంజి. ఎల్లు శ్రీనివాస్ రెడ్డి. ఏరుకొండ యాకన్న.పడిదాం లింగమూర్తి.ప్రసన్న. సంపత్. నవీన్ అల్లి వెంకన్న. పొన్నాల వెంకన్న. మద్దిరాల రమేష్. ఎల్లయ్య. ప్రభాకర్. సుమన్.అశోక్. నాగన్న. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్



**తొలి సమయం దంతాలపల్లి ఏప్రిల్ 8**
దంతాలపల్లి మండలం గున్నెపల్లి, దాట్ల, రేపోణి గ్రామంలో జై బాపు,జై భీమ్, జై సవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ఆదేశాల ప్రకారం డోర్నకల్ శాసనసభ్యుడు రామచంద్రనాయక్ సహకారంతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం పట్ల కేంద్ర ప్రభుత్వం చట్టాలను మార్చే ప్రయత్నం చేయడం మరియు మహాత్మా గాంధీ గారూ కన్న కలలను వారి ఆశయాలను తుంగలో తొక్కడం జరుగుతుంది ప్రతి ఒక్క రు భరతమాత బిడ్డలు భారతీయ పౌరులుగా బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమంలో భాగంగా ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ సంపెట రాము. జిల్లా నాయకులు. గురుపాల్ రెడ్డి. లింగారెడ్డి. రాంరెడ్డి. కొమ్మినేని సతీష్.కొమ్మినేని రవీందర్.పొన్నెటీ బాలాజీ. జిల్లా యూత్ కార్యదర్శి ఆవుల సురేష్. నియోజకవర్గ ఉపాధ్యక్షులు హరికృష్ణ.మండల యూత్ అధ్యక్షులు సంపెట సురేష్ గౌడ్.మండల నాయకులు.తండా రాములు. నవీన్ రెడ్డి.వెంకటానారయణ గౌడ్ మాజీ ఎంపీటీసీ మధుకర్ రెడ్డి. దుండీ వెంకటేశ్వర్లు. గ్రామ పార్టీల అధ్యక్షులు. మహేందర్ రెడ్డి.ఆంజి. ఎల్లు శ్రీనివాస్ రెడ్డి. ఏరుకొండ యాకన్న.పడిదాం లింగమూర్తి.ప్రసన్న. సంపత్. నవీన్లి అల్లి వెంకన్న. పొన్నాల వెంకన్న. మద్దిరాల రమేష్. ఎల్లయ్య. ప్రభాకర్. సుమన్.అశోక్. నాగన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు- మనబడి మనబస్తీ

## అభివృద్ధి పనులపై సమీక్ష

**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 8**



వరంగల్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో మన ఊరు మనబడి - మన బస్తీ పథకం కింద మంజూరు అయినా పనులు పెండింగ్ సమస్యలపై సంబంధిత ఇంజనీర్ శాఖల అధికారులు , ఎంఈవోలు లతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డి ఆర్ వో విజయలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్లు పాల్గొని ఏంఎ ఎంబీ పనుల పెండెన్సీ పై సమీక్ష నిర్వహించడమైనది. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన ఊరు మనబడి కింద మంజూరు అయిన పనుల వివరాలు, అడ్మినిస్ట్రేషన్ మంజూరు, పూర్తి వివరాలతో ఎంబి లు సమర్పించవలసిందుగా ఎంఈఓ లు మరియు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ ఇ ఈ ఇజ్జగిరి, ఆర్ అండ్ బి ఈ ఈ,సంబంధిత శాఖల అధికారులు స్కూల్ హెడ్మాస్టర్లు పాల్గొన్నారు.

# వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

## వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 8**

హనుమకొండ: వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి పనులను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి పనులపై నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ వెంకట్రామ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, కుడా వైస్ చైర్మన్ అశ్విని తానాజీ వాకడే లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా భద్రకాళి చెరువు పూడికతీత పనులు, భద్రకాళి మాఢవీధుల నిర్మాణ పనుల పురోగతి, జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం లో జరుగుతున్న అభివృద్ధి పనులు, రోడ్ల విస్తరణ పనులు, ఇందిరమ్మ ఇండ్లు,బిహెచ్కె పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ భద్రకాళి చెరువు పూడికతీత పనులను వర్షాకాలం కంటే ముందే పూర్తి చేయాలన్నారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలన్నారు. భద్రకాళి మాఢ వీధుల నిర్మాణంలో ఏవైన ఇబ్బందులు ఉన్నట్లయితే వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఇండోర్ స్టేడియం, జిమ్నాస్టిక్స్, స్విమ్మింగ్ పూల్ పునరుద్ధరణ పనులు వారంలో ప్రారంభించి నెలాఖరు నాటికి పూర్తి చేయాలన్నారు. నగరంలో రోడ్ల విస్తరణ పనులను త్వరగా పూర్తిచేయాలని, ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు.



వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించి లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేయాలన్నారు. ప్రజల సందర్శనార్థం కలెక్టర్ పాత భవనాన్ని పునర్వినియోగం కోసం ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. దీనికి సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి , కుడా పిఓ అజిత్ రెడ్డి, ఈ భీమ్ రావు, ఇరిగేషన్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వారంలోగా ధాన్యం కొనుగోలు కేంద్ర్రాలను ఏర్పాటు చేయాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 8**

హనుమకొండ జిల్లాలోని అన్ని మండలాల పరిధిలో ని 150 ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వారంలోగ ప్రారంభించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించిన రూట్ మ్యాపును తయారుచేసి వెంటనే అందించాలన్నారు. జిల్లాలో ఇప్పటికే కొన్ని కొన్నిచోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయ్యాయని, మిగతా వాటిని కూడా వారంలోగా ప్రారంభించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యపు సంచులు సరిపోను నిల్వ ఉంచాలని, ధాన్యము తూచే కాంటాలు సరిగా ఉన్నాయా లేదా అని ముందే చూసుకోవాలన్నారు. ధాన్యంలో తేమశాతం లేకుండా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద తేమశాతాన్ని కొలిచే మాశ్చరైజర్ మిషన్ తప్పనిసరిగా ఉండాలన్నారు. టార్పాలిన్ కవర్లు కూడా ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద సిద్ధంగా ఉంచాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలో పేమెంట్స్ జరగాలని అన్నారు. క్రమ పద్ధతిలో రైతులకు కూపన్లు అందజేయాలని, వాటి ప్రకారంగానే కొనుగోలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కొమరయ్య, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వరంగల్‌లో జాబ్ మేళా ఏర్పాట్లపై మంత్రి కొండా సురేఖ ఆరా

## టాస్కు సీఈఓ శ్రీకాంత్ సింహ, సీఆర్ఓ ప్రదీప్, ఓఎస్డీ సుమంత్, శ్రీనివాస్‌తో భేటీ

**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 8**

జాబ్ మేళా విజయవంతం చేయాలని మంత్రి సురేఖ ఆదేశం తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రత్యేక చొరవ తీసుకొని ఏప్రిల్ 11న వరంగల్ జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులకు టాస్క్ సంస్థ సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్న మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత అందరూ సద్వినియోగం చేసుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ మేరకు రాష్ట్ర మంత్రి కొండా సురేఖ హైదరాబాద్ లోని తన నివాసంలో జాబ్ మేళా నిర్వాహకులు, ఉన్నతాధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టాస్కు సీఈఓ శ్రీకాంత్ సింహ, సీఆర్ఓ ప్రదీప్ రెడ్డి, అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి ఓఎస్డీ నార్ల సుమంత్, స్పెషల్ ఆఫీసర్ శ్రీరాముల శ్రీనివాస్ పాల్గొన్నారు. కాగా, ఈ జాబ్ మేళకు హాజరవుతున్న కంపెనీల వివరాలు మంత్రి సురేఖకి వివరించారు. అయితే, అత్యధిక నిరుద్యోగ యువతకి ఈ జాబ్ మేళను సద్వినియోగం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి వారికి సూచించారు. జాబ్ మేళా కి హాజరయ్యే వారికి భోజనం, మంచి నీటి ఏర్పాటు చేయాలని.అందుకోసం తాను వ్యక్తిగతంగా ఆర్థికంగా కూడా సహకారం అందిస్తానని మంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం వేసవికాలం కావడంతో.ఎండలు బాగా ఉన్నాయని.జాబ్ మేళాకు హాజరయ్యే వారు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉండాలంటే వైద్య సదుపాయం కూడా ఏర్పాటు చేయాలని మంత్రి చెప్పారు. అక్కడ రెండు లేదా మూడు అంబులెన్స్ కూడా జాబ్ మేళా వద్ద ఉంచాలని ఎవరికైనా నిరుద్యోగులకు ఆ సమయంలో అనారోగ్యం లేదా అస్వస్థత ఏర్పడితే వాటి ద్వారా వారికి వైద్య సదుపాయం అందించవచ్చని మంత్రి సూచించారు. జిల్లా కలెక్టర్, పోలీసులు,




మున్సిపల్ అధికారులు, ఇతర అధికారులతో సమన్వయం చేసుకొని ఎటువంటి ఇబ్బంది రాకుండా పోలీస్ బందోబస్తు కూడా ఏర్పాటు చేసుకునేందుకు తగిన ప్రణాళికలు రచించాలని మంత్రి సురేఖ వెల్లడించారు. కాగా, వరంగల్ జిల్లా యువతీ యువకులందరూ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని, తమ పేరును నమోదు చేసుకొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే వివరాలను మంత్రి స్వయంగా తెలుసుకున్నారు. నిర్వాహకులు ఇటీవల మంత్రి చేత విడుదల చేయించిన పోస్టర్ లో ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు ఎన్ రోల్ చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 11వ తేదీన ఉదయం 9:30 గంటల నుండి వరంగల్ లోని ఎంకే నాయుడు ఫంక్షన్ హాల్ లో ప్రారంభం అవుతుందని తెలిపారు.

# జూనియర్ లెక్చరర్ గా ఎంపికైన టీచర్ రాంబాబుకు సన్మానం

**మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ ఏప్రిల్ 8 (తొలిసమయం)**

ఇటీవల విడుదలైన జూనియర్ లెక్చరర్ పోస్టుల ఫలితాలలో పోగుళ్లపల్లిలో సోషల్ స్కూల్ అసిస్టెంట్ గా విధుల నిర్వహించిన మద్రి రాంబాబు ఎంపిక కావడం తెలిసి మంగళవారం ఎమ్మార్సీ లో మండల విద్యాధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ ఆయనను సన్మానించారు. 2006 డిఎస్సీ లో తొలిసారిగా ఎస్జీటీ గా ఎంపిక అయి మద్రిపల్లి(లక్నెపల్లి) ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వర్తించారు. పట్టుదలతో 2012 డీఎస్సీలోనూ సోషల్ స్కూల్ అసిస్టెంట్ గా ఎంపిక కాబడి, అపరాజుపల్లి, జల్లి జెడ్పీ పాఠశాలలలో విధులు నిర్వర్తిస్తూనే జీవో 317 లో భాగంగా పోగుళ్లపల్లి జెడిపిపి పాఠశాలకు బదిలీ అయినారు. తన ఆశయం ఉన్నతోద్యోగం కోసం... కష్టపడే తత్వం కలిగిన రాంబాబు గ్రూప్ - 2, జూనియర్ లెక్చరర్ కోసం అవిరళంగా చదివారు.




2025 జె. ఎల్. ఫలితాలలో ఎకానమిక్స్ లెక్చరర్ గా ఎంపిక కాబడి ఏటూరునాగార ంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నియామకం అయినారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక కొత్తగూడ విద్యాధికారి లక్ష్మీనారాయణ రాంబాబు ని ఎమ్మార్సీలో శాలువ, తన స్వరచన ఆదియోధులు పుస్తకం బహుకరించడంతో పాటు ప్రత్యేకంగా ఇప్పపువ్వు లడ్డు తినిపించారు. ఈ కార్యక్రమంలో హిందీ టీచర్ కొమురయ్య, సీ ఆర్పీ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# వయో వృద్ధుల పట్ల గౌరవంగా మెలగాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 8**

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దివ్యాంగుల, వయోవృద్ధులు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టం 2007 కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుటుంబ సభ్యులు బాధ్యతగా తమ తల్లిదండ్రులను పోషించి సంరక్షించాలని అన్నారు. వయో వృద్ధులను గౌరవించే గొప్ప సంస్కృతి మనదని, వారితో గౌరవంగా ఉంటూ ప్రేమతో మసులుకోవాలని సూచించారు. వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం 2007, నియమావళి రూల్స్ 2011 అమలు చేయడంతో పాటు వయోవృద్ధులను నిర్లక్ష్యం చేస్తూ మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేసిన పక్షంలో టోల్ ఫ్రీ నంబర్ 14567కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. అధికారులు వెంటనే విచారించి చర్యలు తీసుకుంటారని తెలిపారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో వృద్ధుల సమస్యల వివరాలను సేకరించి, నెలకు ఒకసారి వృద్ధుల కుటుంబాలను సందర్శించి వారికి భరోసా ఇవ్వాల్సిందిగా ఎస్.హెచ్ ఓ లను కలెక్టర్ సూచించారు. అర్హులైన ప్రతి ఒక్క వయోవృద్ధునికి ఆసరా పెన్షన్స్ మంజూరు చేయాలన్నారు. తల్లిదండ్రుల పోషణ మరియు సంరక్షణ చట్టం పై ప్రతి అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. వయోవృద్ధుల కొరకు జిల్లాలో డే కేర్ సెంటర్, అనాథలైన ఒంటరి వయోవృద్ధుల వృద్ధాశ్రమమును మంజూరు చేయవలసిందిగా సీనియర్ సిటిజన్ కమిటీ సభ్యులు కోరగా అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి , ఏసిపి తిరుపతి, డి ఆర్ డి ఓ కౌసల్యా దేవి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి సాంబశివరావు, ఎంజీఎం ఆర్ ఎం ఓ శశి కుమార్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రాజమణి, డీసీ హెచ్ .రామ్మూర్తి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## హసన్ పర్తి మండలం

## వంగపహాడ్ గ్రామంలో ఆసరా స్టోర్‌ను

# ప్రారంభించిన కలెక్టర్..

### హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 8**

మహిళా సంఘ సభ్యులు గ్రూపుగా ఏర్పడి సామూహికంగా వ్యాపార రంగాల్లో రాణించడానికి ప్రభుత్వం సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. హసన్ పర్తి మండలం వంగపహాడ్ గ్రామంలో ఆసరా స్టోర్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఓమిని మార్ట్ కేంద్ర ప్రభుత్వ ఆర్గనైజ్ సంస్థ సహకారంతో హనుమకొండ జిల్లా ను పైలెట్ ప్రాజెక్టుగా ఎంచుకొని మొదట సోమిడి గ్రామంలో అదేవిధంగా నేడు వంగపహాడ్ గ్రామంలో ఆసరా స్టోర్ ను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.గ్రామీణ మహిళలు వారి నైపుణ్యాన్ని బట్టి తయారు చేయు వివిధ వస్తువులను గ్రామంలో నేరుగా అమ్మేందుకు గాను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మహిళా స్టోర్ ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని ప్రజల అవసరాలను గుర్తించి దానికి అనుగుణంగా ఓమిని మార్ట్ సాంకేతిక సహకారంతో మహిళలకు శిక్షణ ఇచ్చి నాణ్యమైన వస్తువులు అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. మహిళలు ఒక యూనిట్ గా ఏర్పడి వారు తయారు చేసిన వస్తువులను వారే స్వయంగా విక్రయించడం ద్వారా అధిక లాభాలు సంపాదించవచ్చని కలెక్టర్ అభిప్రాయపడ్డారు మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఎంతగానో దోహదపడగలరని రాష్ట్ర ప్రభుత్వం అందించు రాజీవయువశక్తి పథకం ద్వారా ఆర్థిక సహాయాన్ని.పొంది ఆసరా స్టోర్లను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జిఎం ఇండస్ట్రీస్ నవీన్ కుమార్, జిల్లా ఎస్సి కార్పొరేషన్ అధికారి బాలరాజు, డిడబ్ల్యూఓ జయంతి, ఓమిని మార్ట్ ఎండి రాజేష్, స్థానిక తహసిల్దార్ చల్లా ప్రసాద్, ఇంచార్జి ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, ఇతర అధికారులతో పాటు స్థానికులు పాల్గొన్నారు.

# గ్యాస్ ధరలతో అదనపు భారం

**పెరుగుతున్న ధరలతో తీవ్ర ప్రభావం**




**హైదరాబాద్,ఏప్రిల్8:** పెరిగిన పెట్రో,గ్యాస్ ధరలతో వాహనదారులు గొల్లుమంటున్నారు. తెల్లారేసరికి ఎంత పెరుగుతుందో అన్న ఆందోళనలో ఉన్నారు. ఇటీవల పెరిగిన ధరలతో ఒక్కో వాహనదారుడిపై కనీసం 300 వరకు అదనపు భారం పడుతుందని అంచనా వేస్తున్నారు. ఇవి కాక రవాణారంగంపై పెరుగుదల ప్రభావం పడుతోంది. దీంతో నిత్యావసర ధలరు విపరీతంగా పెరిగాయి. గతంలో మహా అయితే ఏడాదిలో రెండుసార్లు ఇంధనం ధరలు పెరిగేవి. ఇప్పుడేమో తెల్లవారితే ధరల్లో మార్పు కనిపిస్తోంది. అప్పట్లో ధరల పెరుగుదల తెలుసుకుని వినియోగదారులు ముందుగానే పెట్రోల్, డీజల్ పోయించుకునేవారు. ఇప్పుడు ముందు రోజు పెట్రోల్ పోయించుకున్న ధరకు, మరుసటి రోజుకు గమనిస్తే మనకు తెలియకుండానే పైసల్లో పెరుగుతోంది. ఈ పైసలే.. రోజుల వ్యవధిలో రూపాయిల్లోకి చేరుతున్నాయి. పెట్రోల్ నిత్యావసర సరుకులా మారింది. ఈ క్రమంలో పెరుగుతున్న ధరలు భారంగా మారుతున్నాయి. పరోక్ష భారం కూడా ఎక్కువే.పెట్రోల్, డీజల్ ధరలు రోజు వారీగా చూసినప్పుడు పెరుగుదల పైసల్లోనే కనిపిస్తోంది. ప్రత్యక్షంగా వినియోగదారుడిపై దాని ప్రభావం అంతగా కనిపించదు. కానీ, వాటి ధరల పెంపుతో రవాణా ఛార్జీలు, వస్తువుల తయారీపై భారం పడుతోంది. డీజల్ ధర పెరుగు దలతో వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ట్రాక్టరు, హార్వెస్టర్ అద్దె ధరలు పెరిగి పెట్టుబడి ఖర్చులు పెరుగుతున్నాయి. ఇవన్నీ వాహనాల్లేని వినియోగదారులపైనా భారం పడుతున్నాయి. ఇకపోతే తాజాగా వంటగ్యాస్ సిలెండర్లు,పెట్రోల్, డీజిల్ పై వడ్డింపు మొదలైంది. ప్రభుత్వం సోమవారం ఎల్ పిజి ధరను రూ. 50 పెంచింది. ఉజ్వల వినియోగదారులతో పాటు, సాధారణ ప్రజలకూ కూడా గ్యాస్ సిలెండర్ ధర పెరుగుతుంది. అలాగే, పెట్రోలు, డీజిల్ పై ఎక్సైజ్ డ్యూటీని కేం ద్ర ప్రభుత్వం 2 రూపాయలు పెంచింది. కొత్త ధరలు ఏప్రిల్ 8 నుంచే అమలులోకి వచ్చాయి. ఉజ్వల పథకం లబ్ధిదారులకు ప్రస్తుతం రూ. 500 గా ఉన్న గ్యాస్ సిలిండర్‌కు ఇక రూ. 550 చెల్లించాలి. అలాగే సాధారణ వినియోగదారులకు ప్రస్తుతం 803 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్‌కు ఇక 853 రూపాయలు చెల్లించాలి. హైదరాబాద్, సికింద్రాబాద్‌లో ప్రస్తుతం గ్యాస్ సిలెండర్‌కు రూ. 855 రూపాయలు చెల్లిస్తున్న వినియోగదారులు ఇక రూ. 905 చెల్లించవలసి ఉంటుంది. చమురు మార్కెటింగ్ కంపెనీలు ఏటా 43 వేల కోట్ల రూపాయలు నష్టపోతున్న కారణంగానే ఎల్ పిజీ ధరలు పెంచవలసి వచ్చినట్లు కేంద్రమంత్రి హర్దీప్ పురి వివరించారు. పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకం పెంచడం వల్ల రీటైల్ ధరల పై ఎలాంటి ప్రభావం పడదని రెవిన్యూ విభాగం నోటిఫికేషన్ లో పేర్కొంది.

# ఒంటిమిట్టలో విభిన్నంగా సీతారాముల కళ్యాణోత్సవం

**నేపాల్ ప్రాంతంలోనే మిథిలా నగరంగా ప్రచారం**

**కడప,ఏప్రిల్8:** ఒంటిమిట్ట రామాలయంలో భిన్నంగా బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. భద్రాచలంతో పాటు దేశమంతా శ్రీరామనవమి వేడుకలు, కళ్యాణోత్సవాలు జరుగుతాయి. కానీ ఇక్కడ మాత్రం అందుకు భిన్నంగా నిర్వహిస్తారు. ఒంటిమిట్టలో ఈ నెల 11న సీతారాముల కల్యాణత్సవాన్ని పండగ వాతావరణంలో నిర్వహించేందకు ఏర్పాట్లు చేశారు. ఏకశిలానగరిలో శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 11న తితిదే ఆధ్వర్యంలో నిర్వహించే కల్యాణోత్సవం ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాములోరి పెళ్లి క్రతువులో ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. సీతారాముల కల్యాణోత్సవానికి సీఎం చంద్రబాబు హాజరవుతున్నారు. ఇకపోతే చరిత్రలోకి వెళితే.. రాముడి కథే రామాయణం. కేవలం శ్రీ సీతారాముల చరిత్రే అనుకుంటే పొరపాటే. జీవనవిధాన్ని తెలిపే మాహాకావ్యం. రామాయణంలో ప్రధాన ఘట్టాల్లో సీతారాముల కళ్యాణం ఒకటి. అసలు ఈ కళ్యాణం మొదట ఎక్కడ జరిగింది... కౌశల్యా తనయుడు శ్రీరాముడు అయోధ్యలో జన్మించాడు. సీతమ్మ తల్లి మిథిలానగరంలో జన్మించింది. రాముడి మామగారైన జనకుడు పాలించిన రాజ్యమే మిథిలా నగరం. బీహార్ నుంచి నేపాల్ వరకూ ఈ మిథిలా రాజ్యం విస్తరించి ఉందని చెబుతారు. ఈ రాజ్యాన్ని విదేహా రాజ్యం అని కూడా పిలిచేవారట. ఆ పేరుమీదే సీతాదేవికి వైదేహి అనే పేరువచ్చింది. అప్పట్లో జనకుడు ఉన్న రాజధానే ప్రస్తుతం నేపాల్లో ఉన్న జనక్ పూర్ అని ప్రజల నమ్మకం. సీతాదేవి జన్మించిన ప్రాంతం ఇదేనన్న విషయం కాలక్రమేణా ప్రజలు మర్చిపోయారు. సుర్కిశోర్దాస్ అనే సన్యాసికి 1657లో ఇక్కడ సీతాదేవి విగ్రహాలు లభించడంతో, ఇక్కడి ప్రజలు తమ చరిత్రను తిరిగి గుర్తుచేసుకోవడం మొదలుపెట్టారు. ఆ చరిత్రకు చిహ్నంగా 1910లో వృషభాను అనే నేపాల్ రాణి 'జానకీ మందిర్' పేరుతో ఓ ఆలయాన్ని నిర్మించారు. వేల గజాల విస్తీర్ణంలో, 150 అడుగుల ఎత్తున్న ప్రాకారంతో, పాలరాతి గోడలూ, అద్దాల మేడలతో నిర్మించిన ఈ ఆలయానికి అప్పట్లో తొమ్మిది లక్షల రూపాయలు ఖర్చయిందట. అందుకనే ఈ ఆలయానికి 'నౌ లాఖ్ మందిర్' అన్న పేరు కూడా ఉంది. జానకీమందిర్ నిర్మించిన ప్రాంతంలోనే సీతాదేవి శివ ధనుస్సుని పూజించిందని చెబుతారు. సీతారాముల కళ్యాణం జరిగింది కూడా ఈ స్థలంలోనే అని భక్తుల విశ్వాసం. అందుకనే జానకీమందిరంలోని నైరుతి దిక్కున పెద్ద వివాహ మండపాన్ని నిర్మించారు. ఏటా మార్గశిర మాసం శుక్ల పంచమి రోజున ఇక్కడ వైభవంగా సీతారామ కళ్యాణం నిర్వహిస్తారు. ఆ రోజే సీతారాముల వివాహం జరిగిందని అక్కడి ప్రజల నమ్మకం.

# మానుకోట జర్నలిస్ట్ వ్యవస్థలో అక్రమ త్రిబంధం..

అధికారులు, ప్రజా ప్రతినిధులు జర్నలిస్టు వ్యవస్థ త్రిబంధమే.. వెరసి 58మంది కి జర్నలిస్టుకాలనీ

-అధికారులు, ప్రజా ప్రతినిధులు, జర్నలిస్తులు ట్రైబందం అయ్యాక, నిజమైన జర్నలిస్టులకు దిక్కెవ్వరు!

- జిల్లా కోర్ట్, హైకోర్ట్ ఆశ్రయించునున్న జర్నలిస్టులు..

- గతంలో అన్యాయం జరిగిన జర్నలిస్టులు జిల్లా కోర్టు, ఆపై హై కోర్ట్ కు వెళ్లారు"

మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సభలో కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్ ముందు

సామాజిక కర్త సోమారపు వీర స్వామి మాట్లాడిన మాటలు పరిగణలోకి తీసుకోక పోవడం శోచనీయం

అదే సభ లో ఎమ్మెల్సీ తక్కెళ్ల పెల్లి రవీందర్ రావు, ప్రభుత్వవిప్ డాక్టర్ రామచంద్రనాయక్ శాసనసభ్యులు మురళీ నాయక్ ఉన్నారు

"మానుకోటలో సమృద్ధిగా ప్రభుత్వ భూములు ఉన్నాయి అని పేదలకు చెందాల్సిన భూములు దర్జాగా జర్నలిస్టుల పేరున కబ్జాకు గురి అవుతున్నాయి అని సామాజిక కర్త తెలంగాణ ఉద్యమనాయకులు సోమారపు వీరస్వామి అన్నారు..మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవం, శనివారం 5వ తారీకున మానుకోట జిల్లా కేంద్రంలోని కలెక్టర్ సమావేశ మందిరం లో షెడ్యూల్ కులాల సంక్షేమ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగింది.. ఈ సభలో జిల్లా మొత్తం గా ఉన్న ఎస్సీ సామాజిక పోరాట నాయకులు, ఉద్యమకారులను ఆహ్వానించారు. ఈ సందర్బంగా సీనియర్ సామాజిక కర్త, తెలంగాణ ఉద్యమనాయకులు సోమారపు వీర స్వామి మాట్లాడుతూ.. మానుకోట లో ప్రభుత్వ భూములు విస్తారంగా ఉన్నాయని అవి జర్నలిస్టుల పేరున జర్నలిస్టులు కాని వారిచే కబ్జాకు గురైతున్నాయని ఆవేదనచెందారు, వాటిని కాపాడవలసిన బాధ్యత అధికారులకు ఉంటుందని సూచించారు. 80 గజాల జాగ కోసం జిల్లాకు చెందిన పలు గ్రామాల నుండి గుడిసెలు వేశారని అన్నారు, వారు రేయి అనక పగలనక వానఅనక ఎండనక జర్నలిస్టుల ప్రక్కనే గుడిసెలు వేసుకొని అక్కడే ఉంటున్నారు,ఈ తతంగానికి సుమారు 3సంవత్సరాలు కావస్తుందని అన్నారు. వాళ్ళకు రాని ఇంటి జాగలు జర్నలుస్టుల పేరున మాత్రం ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కావడాన్ని అధికారులు గమనించాలని కోరారు ఈ మాటలు ప్రత్యక్షంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, డిప్యూటీ కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పొలు కూడా ఉన్నారు, విన్నారు,






**తొలి సమయం మహబూబాబాద్ మర్చి8:**
జర్నలిస్టులకు నీవేషణ స్థలాలు ఇవ్వడం లో ప్రమాణాలు పాటించలేదు, గత డీపీఆర్ వో అక్రిడేషన్ కార్డ్స్ డమ్మీ ఛానల్స్ పేరున అమ్ముకున్నాడు,ఆ ఛానల్స్ కు దిక్కు దివాన లేదు, ఫేక్ పేపర్స్ పెట్టారు,మొత్తం 58 మంది వాళ్ళ అక్రి డెషన్స్,మరియు అసలే అక్రిడేషన్స్ లేకుండా లిస్టులో అక్రిడేషన్స్ ఉన్నట్లు గా ఏదో ఒక ఛానల్ పేరు పెట్టుకున్నారు. గెజిట్ అయిన లిస్టులో ఫోర్జెరి చేసి దొంగలను ఎక్కించారు, ఈ దొంగ వేషాలు మొత్తంగా గత డీపీ ఆర్వో ద్వారా జరిగింది, దీనికి అధికారులు వత్తాసు పలికారు,అనే కారణంగా జిల్లా కోర్టు ను ఓ 16మంది ఆశ్రయించారు. ఫోర్జెరి చేసిన వారిపై చర్యలు లేక పోగా.. 58 మందికి నామ్స్ పాటించకుండా డోర్ రిజిస్ట్రేషన్ ఇచ్చారు సకల సౌకర్యాలు కల్పించే ప్రయత్నం, రాజకీయప్రజా ప్రతినిధులు ప్రత్యేక్షంగా అత్యుత్సాహం చేస్తున్నారు, అధికారులు మాత్రం లీగల్ గా దొరుకకుండా మాకు సంబంధం లేదు అంటున్నారు. కేవలం పట్టాలు ఇచ్చాం కాని ఫిజికల్ గా వప్పజెప్పలేదాంటూ..చెవిలోపూలు పెడుతున్నారు. ఇదంతా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఫేక్ జర్నలిస్టులు ట్రై బాండ్ అయ్యారు అని జిల్లా మొత్తం గా వైరల్ అవుతోంది అని కలెక్టర్ గమనించాలని వృత్తి ధర్మం, పాటించే జర్నలిస్టులు కోరుకుంటున్నారు

ఇప్పటి కైనా జిల్లా కలెక్టర్ 58 మంది జెర్నలిస్ట్ ల కార్డ్స్ చెక్ చెయ్యాలి, డమ్మీ ఛానల్స్ కు గత డీపీ ఆర్వో కార్డ్స్ ఎలా ఇచ్చారో చర్యలు తీసుకోవాలి,నీవేషణ స్థలం కొట్టేసి వేరే వృత్తుల్లో ఉన్నోళ్లు ఎంత మంది ఉన్నారు, 58మందిలో ప్రస్తుతం ఫీల్డ్ మీద లేనోళ్ళు ఎవరు, సీనియారిటీ లేకుండా ఏదో ఓ ఛానల్ డబ్బులు పెట్టి కార్డ్స్ తీసుకొని ఆ సంస్థను గాలికి వదిలేసి సొంతంగా సత్రోల్ యూట్యూబ్ ఛానల్ పెట్టుకొని ఊరేగే వారు ఇవరు అని పరిశీలన చెయ్యాలి ప్రధాన పత్రికల్లో పనిచేస్తున్న ఎవరెవరు రెండు సార్లు తీసుకున్నారో విచారణ చెయ్యాలి, అసలే అక్రి లేని వారి పేర్లు గెజిట్ లిస్టులో ఎక్కించడానికి కారణం అయిన అధికారులు పై చర్యలు తీసుకోవాలని అన్యాయం జరిగిన జర్నలిస్టులు కోరుతున్నారు. రోజు రోజుకు ఈ అంశం వేడెక్కి వేడెక్కి అవంచనీయసంఘటనలు జరుగ కుండా జిల్లా కలెక్టర్ చొరువతీసుకొని జర్నలిస్టుల్లో ఫేక్ జర్నలిస్టులకు చోటు లేకుండా చేసీ మానుకోట జర్నలిస్టు వ్యవస్థను కాపాడాలని జర్నలిస్టులు కోరుకుంటున్నారు..

# ట్రంప్ తీరుపై సర్వత్రా నిరసనలు

**- దేశాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టారు - ప్రముఖ ఆర్థికవేత్తల విమర్శలు**

**వాషింగ్టన్,ఏప్రిల్8:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధానాలపై విదేశాల్లోనే కాదు.స్వదేశంలోనూ తీవ్రవిమర్శలు వస్తున్నాయి. ఇప్పటికే అమెరికాలో పలు నగరాల్లో ప్రజలు వీధుల్లోకి వచ్చి ప్రదర్శనలు చేసారు. ట్రంప్ తీరుతో దేశీయ ఆర్థిక రంగం కుదేలవుతుందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. అలాగే ప్రపంచ దేశాలపై ప్రకటించిన ప్రతీకార సుంకాల ప్రభావంతో దేశంలో ద్రవ్యోల్బణం పెరగడంతోపాటు.. ఆర్థిక మాంద్యం వచ్చే ప్రమాదం ఉందని విమర్శలు చెలరేగాయి. భారీగా అసంబ ద్ధమైన టారిఫ్‌లను విధించి.. ప్రపంచం మొత్తంపై ఆర్థికయుద్ధం ప్రకటించారు. వాణిజ్య భాగస్వామిగా, మార్కెట్‌గా, పెట్టుబడులకు అనుకూలంగా మన దేశంపై ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీసేలా ముందుకువెళుతున్నారని విమర్శలు వస్తున్నాయి. టారిఫ్‌ల పాలసీ పెట్టుబడులు ఆపేలా, వినియోగదారులు వ్యయాలు నిలిపేసేలా, అమెరికా ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఇవి సాగుతున్నాయని అక్మెన్ అభిప్రాయ పడ్డారు.ఇవి పెడదారి పట్టకుండా చూసుకోవాల్సి ఉంది. ఆర్థికమాంద్యం ప్రమాదం ఉందని జేపీ మోర్గాన్ సీఈవో జెమి డిమోన్ తాజాగా అభిప్రాయపడ్డారు. ఆయన వాటాదారులకు విడుదల చేసిన వార్షిక లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. భారత్ వంటి దేశాలను తన దారిలోకి తెచ్చుకొనేకంటే.. వాటితో సన్నిహిత సంబంధాలను పెంచుకోవాలని ఆయన సూచించారు. ఇక భారత్ వంటి నాన్ అలైన్ దేశాల విషయంలో అమెరికానే స్నేహహస్తం చాచి సన్నిహిత సంబంధాలు ఏర్పర్చుకోవాలన్నారు. కీలక వాణిజ్య భాగస్వాములతో లోతైన వాణిజ్య సంబంధాలు కలిగి ఆర్థిక, భౌగోళిక రాజకీయ పరంగా మంచిది. అమెరికా కూటమిలో భాగస్వాములు కాకుండా ఉన్న నాన్ అలైన్ దేశాలైన భారత్, బ్రెజిల్ వంటి వాటితో సన్నిహితంగా ఉండాలి. వారికి వాణిజ్యం, పెట్టుబడుల్లో అమెరికా స్నేహహస్తం అందించాలని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో విధించిన టారిఫ్‌లు ద్రవ్యోల్బణాన్ని పెంచొచ్చు. అది ఆర్థికమాంద్యానికి దారితీయడానికి చాలా అవకాశాలున్నాయి. ఆర్థిక వ్యవస్థ చెప్పుకోదగ్గ స్థాయిలో కుదుపులకు లోనవుతుంది. ఇందులో పన్ను సంస్కరణలు, డీ రెగ్యులేషన్లకు దారితీ యడం సానుకూల అంశాలైతే.. పన్ను, వాణిజ్యయుద్ధం, ఏమాత్రం తగ్గుముఖం పట్టని ద్రవ్రోల్బణం, ఆర్థిక లోటు–, ఆస్తుల విలువల గణనీ యంగా పెరగడం, అస్థిరత వంటివి ప్రతికూలాంశాలుగా ఆయన విశ్లేషించారు. పన్నుల పెంపు వల్ల దిగుమతి చేసుకొనే వస్తువులే కాదు.. దేశీయంగా తయారైన వాటి ధరలు కూడా పెరుగుతాయన్నారు. ఇవి స్వల్పకాలం కనపడతాయి. ముఖ్యంగా దేశీయ ఉత్పత్తుల ఇన్‌పుట్ ధరలు, డిమాండ్ రెండూ పెరుగుతాయని వెల్లడించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు అతిపెద్ద మద్దతుదారుగా నిలిచిన సంపన్నుడు బిల్ అక్మెన్ కూడా టారిఫ్‌లను తప్పుపట్టారు. ట్రంప్ విధానాలు వాణిజ్య భాగస్వామిగా అమెరికాపై మిత్ర దేశాలకు ఉన్న నమ్మకాన్ని ఇవి దెబ్బతీస్తాయన్నారు. దీనికి ట్రంప్ కార్యవర్గం టారిఫ్‌లను గణించడానికి ఎంచుకొన్న మార్గం కూడా తప్పని వెల్లడించారు. తప్పుడు లెక్కల కారణంగా ప్రపంచ ఆర్థికవ్యవస్థను కిందకు లాగుతున్నారని మండిపడ్డారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101